తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శుక్రవారం 05-04-2024 | పేజీల్-12

# కాంగ్రెస్, బిఆర్ఎస్ డైవర్షన్ పాలిటిక్స్

## కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ విమర్శ



కరీంనగర్,ఎప్రిల్4: కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ కాళేశ్వరం అంటే బీఆర్ఎస్ కృష్ణ వాటర్ అని తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని

మిగతా 2లో..



దేశ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం నుంచే సురీడు సుర్రుమంటున్నాడు. ఇంట్లో నుంచి కాలు బయటపెట్టాలంటేనే జనాలు హడలెత్తిపోతున్నారు. భానుడు భగభగమండిపోతున్నాడు. ఇంకోవైపు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. మరోవైపు ఐఎండీ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. జూన్ వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని వార్నింగ్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ కీలక మార్గదర్శకాలు విడుదల చేసింది. ప్రజల భద్రత కోసం ఆరోగ్య మంత్రిత్వ శాఖ చర్యలు చేపట్టింది.

# 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత

### తెలంగాణలో మండుతున్న ఎండలు
### పలు ప్రాంతాల్లో 42 డిగ్రీల నమోదు
### రాజకీయ నాయకులకు ముచ్చెమటలు
### ప్రజల భద్రతకై ఆరోగ్య మంత్రిత్వ శాఖ చర్యలు

హైదరాబాద్,ఎప్రిల్4: తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. దీనికితోడు వడగాలులల వీస్తున్నాయి. ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు చేరాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఎండలకు తోడు వడగాలులు సైతం వీస్తుండడంతో జనం అల్లాడుతున్నారు. గురువారం అత్యధికంగా నల్గొండ జిల్లాలో నిడమనూరులో 43.5 డిగ్రీలకు ఉష్ణోగ్రత రికార్డయ్యింది.

మిగతా 2లో..

# కొమురంభీం జిల్లాలో ఏనుగు బీభత్సం

## రైతులపై ఏనుగు దాడి.. ఇద్దరు మృతి

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ఎప్రిల్4: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏనుగు దాడికి మరో రైతు బలైపోయాడు. పెంచికలపేట మండలం కొండపల్లి గ్రామానికి చెందిన కారు పోచయ్య అనే రైతు వ్యవసాయ పనుల కోసం పంట పొలంలోని కరెంటు మోటార్ వేయడానికి గురువారం) ఉదయం వెళ్లే క్రమంలో ఏనుగు ఒక్క సారిగా దాడి చేయడంతో..పోచయ్య అక్కడికక్కడే మృతి చెందారు. కాగా, నిన్న ( బుధవారం ) చింతల మానేపల్లి మండలం బోరేపల్లి గ్రామంలో శంకర్ అనే రైతుపై దాడి చేసి అక్కడికక్కడే చంపి వేసిన ఘటన మరిచిపోక ముందే.. నేటి ఉదయం కారు పోచయ్యపై దాడి చేసి చంపేయడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏనుగు దాడికి ఇద్దరు మృతి మరణించారు.

మిగతా 2లో..

# నీలం మధుకు టిక్కెట్‌పై కాటా ఆగ్రహం

## ఇద్దరి మధ్య సయోధ్యకు దిగిన కొండా సురేఖ

హైదరాబాద్,ఎప్రిల్4: మెదక్ పార్లమెంటును గెల్చుకునే క్రమంలో నేతల మధ్య సయోధ్యకు కాంగ్రెస్ రంగంలోకి దిగింది. అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి నీలం మధు, కాటా శ్రీనివాస్ గౌడ్ మధ్య రాజకీయ పంచాయితీ కొనసాగుతున్న విషయం తెలిసిందే. తాజాగా మెదక్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధును కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో

మిగతా 2లో..

# నేత కార్మికులపై కాంగ్రెస్ కక్ష

### వారి ఉపాధిపై దెబ్బకొట్టిన సర్కార్
### కాంగ్రెస్‌రాకతో చీకట్లు అలముకున్నాయి
### వెంటనే ఆదుకునే ఏర్పాట్లు చేయాలి
### సిఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ

హైదరాబాద్,ఎప్రిల్4: నేతన్నలపై కాంగ్రెస్ సర్కారు కక్ష కట్టిందని, ఎందుకింత కక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు.నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా?... కార్మికులు రోడ్డున పడ్డా కనికరించరా?.. అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

మిగతా 2లో..



# కాంగ్రెస్, బీఆర్ఎస్ డైవర్షన్ పాలిటిక్స్

మొదటిపేజీ తరువాయి..

ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఫోన్ ట్యాపింగ్ అంటే బీఆర్ఎస్ నీళ్లు ఇవ్వట్లేదని అంటుందన్నారు. గురువారం నాడు బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. 6 గ్యారెంటీల అమలుపై చర్చ నడుస్తోందన్నారు. మహిళలకు రూ. 2500 , రూ. 4000 పెన్షన్ ఎక్కడ అని అడుగుతున్నారని చెప్పారు. రైతు భరోసా రూ.15 వేలు ఎక్కడని రైతులు కాంగ్రెస్ నేతలను ప్రశ్నిస్తున్నారన్నారు. వ్యవసాయ కూలీలు రూ.15 వేలు ఇవ్వట్లేదని, వడ్లకు రూ. 500 బోనస్ ఎందుకు ఇవ్వట్లేదని రైతులు నిలదీస్తున్నారన్నారు. ఈ హామీలన్నింటిపై ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకథ ఉందన్నారు. లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని ఆరోపించారు. 100రోజుల పాలనపై మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు 6 గ్యారెంటీలపై ఎందుకు ప్రశ్నించడం లేదని బండి సంజయ్ అన్నారు.

## నీలం మధుకు టిక్కెట్‌పై కాటా ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి..

పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, నీల మధు మధ్య సయోధ్య కుదుర్చేందుకు మంత్రి కొండా సురేఖ రంగంలోకి దిగారు. ఈ క్రమంలో కొండా సురేఖ నీలం మధుతో కలిసి కాటా శ్రీనివాస్ గౌడ్, ఆయన భార్య సుధారాణిని కలిశారు. ఈ సందర్భంగా కాటా సుధారాణి.. కొండా సురేఖ ముందే నీలం మధుపై మండిపడ్డారు. దీంతో నీలం మధు ఏదో చెప్పబోతుండగా, సుధారాణి అడ్డుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న మర్యాదతోనే నీలం మధుని ఏమనలేకపోయాం. లేదంటే నీలం మధు చెంప పగలకొట్టాలనుకున్నా.. నా భర్తను ఇష్టమొచ్చినట్లు మాట్లాడిండు.. మధుకి కామన్ సెన్స్ లేదంటూ సుధారాణి కడిగిపారేశారు. ఇక కొండా సురేఖ సుధారాణిని సముదాయించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో నీలం మధు బీఎస్పీ తరపున పోటీ చేసి కాటా శ్రీనివాస్ ఓటమికి కారణం అయ్యారని ఆయన అనుచరులు ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇంత చేసినా కూడా మళ్లీ నీలం మధును ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడాన్ని కాటా శ్రీనివాస్ వ్యతిరేకించారు. తన గెలుపును అడ్డుకున్న నీలం మధుకి టికెట్ ఎలా ఇస్తారని శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ హైకమాండ్‌ను ప్రశ్నించినట్లు సమాచారం.

## కొమురంభీం జిల్లాలో ఏనుగు బీభత్సం

మొదటిపేజీ తరువాయి..

దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు కోరారు.ఇక, చింతలమానేపల్లి, పెంచికల్ పేట్, బెజ్జూర్ మండలాల్లో ఫారెస్ట్ అధికారులు డప్పు చాటింపు వేయిస్తున్నారు. పోలాల వైపు ఎవరు కూడా వెళ్లొద్దని పిలుపునిచ్చారు. ఏనుగు సంచారం నేపథ్యంలో అలెర్ట్ అయ్యారు. నిన్న టి నుంచి జిల్లాలో ఏనుగు సంచరిస్తుండటంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహారాష్ట్ర వైపు నుంచి వచ్చిన ఏనుగు.. 24 గంటల వ్యవధిలోనే ఇద్దరి ప్రాణాలు తీసింది అని అటవి శాఖ అధికారులు వెల్లడించారు.

## రుణమాఫీపై మాటతప్పిన కాంగ్రెస్

### బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

నాగర్‌కర్నూలు,ఏప్రిల్4: అధికారంలోకి వచ్చిన వెంటనే రుణమాఫీ చేస్తామని చెప్పి.. ఇచ్చిన మాటను తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాగర్‌కర్నూలు ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం



కొలువుదీరగానే డిసెంబర్ 9న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్న హామీ అటకెక్కినట్లేనా అని ప్రశ్నించారు. రైతులకు పెట్టుబడి సాయంగా కొత్త రుణాలు కావాలంటే, పాత అప్పు చెల్లించాల్సిందేనని బెదిరిస్తున్నారని.. రైతుల మెడపై కత్తి పెట్టి మరీ వేధిస్తూ బ్యాంకర్లు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అయ్యా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మీకు డిసెంబర్ 9 గుర్తుందా? లేదా? అని నిలదీశారు. అధికారం మత్తులో మునిగి, ప్రతిపక్ష ఎమ్మెల్యేల కొనుగోలులో పడి ఆ తేదీ, రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీ మరిచిపోయారా? అని ప్రశ్నించారు. అధికారం దక్కగానే ప్రజలకిచ్చిన హామీలన్నీ 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, వాటిని తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్.. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో అన్నదాతల ఆగ్రహానికి మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# 43.5 డిగ్రీల ఉష్ణోగ్రత

మొదటిపేజీ తరువాయి..

తీక్య తండా (నల్గొండ)లో 43.4, ధరూర్ 43.4, పెబ్బేరు (వనపర్తి) 43.3, నాంపల్లె (నల్గొండ) 43.2, కోరట్‌పల్లి (నిజామాబాద్) 43.1, బుగ్గబావి గూడ (నల్గొండ) 43.1, తిరుమలగిరి (నల్గొండ) 43.1, తెలిదేవరపల్లె (నల్గొండ) 43, వడ్డేపల్లి (జోగులాంబ) 43 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాగల మూడురోజుల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. శుక్ర, శనివారాల్లో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఆదివారం రాష్ట్రంలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో వర్షం అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో ఈదురుగాలులతో వానలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వివరించింది.

# నేత కార్మికులపై కాంగ్రెస్ కక్ష

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల తరువాత సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం తెలంగాణలో ఏర్పడిందని అన్నారు. నేతన్నల బతుకులు ఆగం అయ్యేలా కాంగ్రెస్ విధానాలు ఉన్నాయని, నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్డర్లు అపేసిందని మండిపడ్డారు. గతంలో మాదిరిగా నేతన్నలకు చేతినిండా అర్డర్లు వేంటనే ఇవ్వాలని, బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోడ్ వల్ల ఆపిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చేనేత మిత్రా వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని.. ప్రస్తుతం అందుతున్న అన్నీ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. అవసరం అయి-ంతే మరింత సాయం చేయాలని సూచించారు. కేవలం గత ప్రభుత్వంపై దుగ్ధతతో నేతన్నల పొట్ట కొట్టడం సరైంది కాదన్నారు. రైతన్న మాదిరే, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధకరమని, వస్త్ర పరిశ్రమను ఆదుకోకపోతే కాంగ్రెస్ సర్కార్ భారీ మూల్యం చెల్లించక తప్పదని కేటీఆర్ అన్నారు. ఈ పదేండ్లలో నేతన్నలకు చేతి నిండా పని కల్పిస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సమైక్య రాష్ట్రంలో నాటి సంక్షోభం నెలకొందని ఆయన పేర్కొన్నారు. నేతన్నలకు ఆర్డర్లు ఆపడం సరికాదన్నారు. బీఆర్ఎస్ హయాంలో మాదిరే నేతన్నలకు చేతి నిండా పని కల్పించాలని కోరారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోడ్ వల్ల ఆపిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేశారు. చేనేత మిత్రా వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం అందుతున్న అన్నీ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలి. అవసరమైతే మరింత సాయం చేసి ఆదుకోవాలన్నారు. కేవలం గత ప్రభుత్వంపై దుగ్ధతో నేతన్నల పొట్ట కొట్టడం సరైంది కాదు. రైతన్న మాదిరే, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధకరం. వస్త్ర పరిశ్రమను ఆదుకోకపోతే కాంగ్రెస్ భారీ మూల్యం చెల్లించక తప్పదని కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ రాశారు. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లు పండుగలా కళకళలాడిన చేనేతరంగం.. మీ కాంగ్రెస్ రాగానే మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయింది.

2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ హయాంలో వస్త్ర పరిశ్రమ ఎలాంటి దుర్భర పరిస్థితుల్లో మునిగిపోయిందో.. మళ్లీ కాంగ్రెస్ వచ్చి నాగులునెలలు గడవకముందే అదే విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటోంది. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత వైఖరి వల్ల గత నాలుగు నెలలుగా నేతన్నలు చేనేత పనులకు దూరం అవడంతోపాటు, పవర్ లూమ్స్ పూర్తిగా బంద్ అయ్యాయి. చేనేత కార్మికులు, పవర్ లూమ్ ఆసాములతోపాటు కార్మికులు రోడ్డున పడటంతో.. పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ముందు చూపు లేకపోవడం వల్ల వేలాది మంది నేతన్నలు, పవర్ లూమ్ కార్మికులు, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో వారి జీవితాలు దుర్భరంగా మారుతున్నా మీ ప్రభుత్వానికి కనీస కనికరం లేదు. తమకు పని కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్మిక లోకం.. ప్రతినిత్యం దీక్షలు, ధర్నాలు, నిరసనలతో.. ఏదో ఒక రూపంలో తమ ఆందోళన కొనసాగిస్తున్నప్పటికీ మీ ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేకపోవడం అత్యంత దారుణమైన విషయం. ఆదుకోవాల్సిన అధికార పార్టీ నేతలే కార్మికులను అవమానించేలా మాట్లాడటం.. వారి మనోస్థయిర్యాన్ని మరింత దెబ్బతీస్తోంది. ఇటీవల కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం ప్రతి కార్మికుని గుండెను గాయపరిచింది. ఈ క్రమంలోనే ఆర్థిక ఇబ్బందులతో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తడుక శ్రీనివాస్ అనే నేత కార్మికుడు ఉరి వేసుకుని తనువు చాలించాడు. ఇది ఆత్మహత్య కాదు.. ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యగానే నేతన్నలు భావిస్తున్నారు. నేతన్నలపైనా కాంగ్రెస్ కున్న చిన్న చూపు ఈ వ్యాఖ్యల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. కొత్తగా ప్రభుత్వంలోకి వచ్చిన మీకు ఒక్క సారి గతం గురించి వివరించే ప్రయత్నం చేస్తున్నాను. సరిగ్గా ఇవే పరిస్థితులు సమైక్యరాష్ట్రంలో నెలకొని ఉండేవి. తెలంగాణ సాధించాక పాలనా పగ్గాలు చేపట్టిన కేసిఆర్ గారు తెలంగాణలో నేతన్నలను, వస్త్ర పరిశ్రమకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, సంక్షోభం నుంచి గ్టటెక్కించడానికి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. చిక్కిశల్యమైన ఈ పరిశ్రమను ఆదుకోవడానికి స్వయంగా వస్త్ర పరిశ్రమ పెద్దలను పిలిపించి ఒక రోజంతా అధికారులతో కలిసి అప్పటి సీఎం కేసిఆర్ గారు సమీక్ష నిర్వహించారు. నేతన్నల వేతనాలను, కూలీలను రెట్టింపు అయ్యేలా, ప్రతి కార్మికుడు నెలకు 15 నుంచి 20 వేలు సంపాదించుకుని గౌరవప్రదంగా జీవించేందుకు పటిష్టమైన కార్యాచరణను రూపొందించారు. అనేక వినూత్నమైన సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చారు. చేనేత మిత్రా, నేతన్నకు చేయూత వంటి కార్యక్రమాలు ప్రారంభించాము. వీటి కోసం భారీ ఎత్తున గత 60 ఏండ్లలో ఎప్పుడు లేనంత బ్జడెట్ కేటాయించాము. గతంలో ఇతర రాష్ట్రాలనుంచి సరఫరా అయ్యే, రాజీవ్ విద్యా మిషన్, సర్వశిక్ష అభియాన్ కార్యక్రమాల ఆర్డర్లను రాష్ట్రంలోని నేతన్నలకు ఇచ్చి, చేతి నిండా పని కల్పించింది నాటి ప్రభుత్వం. దీంతో అప్పటిదాకా ఉపాధి లేక అల్లాడిన కార్మికులకు పని లభించింది. సంప్రదాయంగా వస్తున్న వృత్తిని కొనసాగిస్తూనే పోటీ ప్రపంచాన్ని తట్టుకునేలా వారిని తీర్చిదిద్దేందుకు కూడా ప్రభుత్వం తోడ్పాటునందించింది. మగ్గాల అధునీకీకరణ, రుణాల మాఫీ, మార్కెట్ తో అనుసంధానం వంటి అల్ రౌండ్ అప్రోచ్ తో ముందుకు సాగింది. వీటన్నింటి వలన కార్మికులకు ఉరట లభించడంతో, వీరికి మరింత పని కల్పించడంతోపాటు, కడుపునిండా అన్నం పెట్టేలా బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలుచేసిన బతుకమ్మ చీరల పథకం ప్రారంభించింది. బతుకమ్మ చీరల ఆర్డర్లు కూడా అందించడంతో.. కార్మికులకు చేతి నిండా పని దొరికింది. దీంతోపాటు.. రంజాన్, క్రిస్మస్ కానుకల్లో ఇచ్చే వస్త్రాల ఆర్డర్లు కూడా వారికి ఇవ్వడంతో కార్మికులకు మరింత ఉపాధి పెరిగింది. ఇలా ఏడాదికి దాదాపు ఎనిమిది నెలల వరకూ వరుస ఆర్డర్లు అందడంతో.. సాంచాల పరిశ్రమలో సంతోషం వెల్లివిరిసింది. పవర్ లూమ్ లను ఆధునీకరించుకునేందుకు సబ్సిడీపై రుణాలు కూడా ఇవ్వడంతో వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన జీవితాల్లో కొత్త వెలుగులు నింపినట్టయింది. నేత రంగానికి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా సాగిన ఆ మహాయజ్ఞం ఎన్నో గొప్ప ఫలితాలను ఇచ్చింది. తెలంగాణలో వస్త్రపరిశ్రమ విస్తరించి ఉన్న వివిధ ప్రాంతాలతోపాటు.. కాంగ్రెస్ తోపాటు గత ప్రభుత్వాల పాలనలో ఒకప్పుడు ఉరిశాలగా ఉన్న సిరిసిల్ల కొత్త కాంతులతో వెలుగులీనింది. వీటికి తోడు నేతన్నకుభీమా అమలుచేయడంతో కార్మికుల కుటుంబాలకు ధీమా లభించింది. వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంతో కార్మికలోకంలో కొనుగోలు శక్తి కూడా పెరిగింది.. ఓవైపు కార్మికుల సంక్షేమం, మరోవైపు సమగ్ర అభివృద్ధితో వారి జీవితాల్లో గుణాత్మక మార్పు వచ్చింది. పవర్ లూమ్ కార్మికులు అధికంగా ఉండే? కరీంనగర్, సిరిసిల్లతోపాటు.. వరంగల్, ఇతర ప్రాంతాల్లోని కార్మికులకు కూడా బీఆర్ఎస్ హయాంలో కోట్ల విలువైన ఆర్డర్లు ఇవ్వడంతో.. వస్త్ర పరిశ్రమకున్న అన్ని సమస్యలు తొలగిపోయాయి. మళ్లీ కాంగ్రెస్ రాగానే చిమ్మ చీకట్లు అలుముకుంటున్నాయి.. పరిశ్రమను దెబ్బతీయడం తో పాటు.. కార్మికుల జీవితాలతో చెలగాటమాడే విధంగా వ్యవహరిస్తున్న మీ కాంగ్రెస్ సర్కారు వెంటనే తన తీరు మార్చుకోవాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిన కార్యక్రమాలను భేషజాలకు వెళ్లకుండా కొనసాగించాలి. మాప్రభుత్వం ఉన్నప్పుడు నెల నెలకు కార్మికుల ఖాతాల్లో నేరుగా సూమారు 3000 రూపాయాల వరకు పడేవి. ఈ ప్రభుత్వం వచ్చాకా చేనేత మిత్రా కార్యక్రమం అగిపోయింది. మూలన పడిన సాంచాలను తిరిగి తెరిపించడానికి.. పరిశ్రమకు రావాల్సిన రూ.270 కోట్లు బకాయిలను కూడా ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. మరోవైపు సొంత రాష్ట్రంలోని కార్మికులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వ పెద్దలు కమిషన్లకు కక్కుర్తి పడి.. తమిళనాడుకు, సూరత్ కు ఆర్డర్లు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది. రైతాంగ సంక్షోభాన్ని చూసినట్టు నేతన్నల సంక్షోభాన్ని కూడా రాజకీయ కోణంలో కాకుండా.. పేద బడుగు, బలహీన వర్గాలైన నేతన్నల కోణంలో ఆలోచించి వెంటనే పరిష్కరించాలని రాష్ట్రంలోని నేత కార్మికుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వెల్లడించారు.

# బిఆర్ఎస్ గొప్ప కార్యకర్తను కోల్పోయింది



**యాలాల్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి** బిఆర్ఎస్ గొప్ప కార్యకర్తను కోల్పోయిందని ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. యాలాల మండల పరిధిలోని జంటుపల్లి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ రామారావు జోష్ అన్నారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి పార్థివ దేహానికి పూలమాలలు అందించారు. రామారావు జోష్ లేని లోటు ఎవరు తీర్చలేరన్నారు. మండల అభివృద్ధికి వారు చేసిన కృషి చిరస్థాయిగా చరిత్రలో లిఖించబడి ఉంటుందన్నారు. %ఎతీం% మంచి నాయకుని కోల్పోవడం బాధాకరంగా ఉందన్నారు. మంచి వ్యక్తిత్వం ఉన్న గొప్ప నాయకుడిగా వారికి మంచి పేరు ఉందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని అందించాలని కోరుకుంటున్నానన్నారు. ఇట్టి కార్యక్రమం లో జంటుపల్లి మాజీ ఉపసర్పంచ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లికి పుస్తె మెట్టెలు అందించిన కౌన్సిలర్ బొంబాయి నాగేశ్వర్

**పరిగి, ఏప్రిల్ 04 : (ప్రజా జ్యోతి)** పరిగి పురపాలక సంఘం 6 వ వార్డ్ చెందిన ఉడిత్యాల వెంకటమ్మ భర్త చంద్రయ్య (ఆటోడ్రైవర్) కూతురు పెళ్లికి పుస్తె మెట్టెలు పురపాలక 6వ వార్డ్ కౌన్సిలర్ బొంబాయి నాగేశ్వర్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉడిత్యాల జంగయ్య, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీతోనే స్త్రీ సాధికారత: కొండా సంగీత రెడ్డి



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):** కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు కొండా సంగీత రెడ్డి.తన భర్త, చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆమె ఎన్నికల ప్రచారం కొనసాగిస్తున్నారు.కొండ సంగీత రెడ్డి గురువారం ఉదయం మహేశ్వరం నియోజకవర్గంలో పర్యటించారు.బడంగ్ పేట్,బాలాజీ నగర్ కాలనీలో 31వ వార్డు మహిళలతో సమావేశమయ్యారు.నరేంద్ర మోదీ సర్కారు మహిళా సాధికారత, సమగ్రాభివృద్ధికి పాటుపడుతోందని సంగీత రెడ్డి తెలిపారు.పీఎం విశ్వకర్మ, ముద్రా లోన్స్ తో మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహిస్తోందని ఆమె తెలిపారు. మహిళలు రాజకీయాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. లోక్ సభ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించడంలో మహిళలు పెద్ద సంఖ్యలో భాగం కావాలని సంగీతా రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి గడ్డ.. కాంగ్రెస్ అడ్డా

– ఎన్ఎస్యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్



**కూకట్పల్లి, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి) :** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ గతంలో సీఎం రేవంత్ రెడ్డి ని ఏ విధంగా అయితే ఇక్కడ గెలిపించుకున్నామో అదేవిధంగా యావత్ మల్కాజిగిరి యువత మొత్తం మీ వెంట ఉండి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మల్కాజిగిరి గడ్డ కాంగ్రెస్ అడ్డా అనే విధంగా నిరూపిస్తామని పట్నం సునీత మహేందర్ రెడ్డి కి గొల్ల జాన్ హామీ ఇచ్చారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన

# ఎంపీటీసీల కో-ఆప్షన్ సభ్యుడు విజయ్ పాల్ రెడ్డి

**కొత్తూరు ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గంలో నందిగామ మండలంలోని చాకలిదానిగుట్ట తాండ మాజీ సర్పంచ్ రాజు నాయక్ నూతన గృహప్రవేశానికి ఎంపీటీసీల కో ఆప్షన్ సభ్యుడు విజయ్ పాల్ రెడ్డి, మాన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి ఎంపీటీసీల కో ఆప్షన్ సభ్యుడు విజయ్ పాల్ రెడ్డి, మాన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



# వీరభద్ర స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్





**ప్రజాజ్యోతి/పటాన్ చెరు** సుప్రసిద్ధ శైవ క్షేత్రమైన బొంతపల్లి వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరభద్ర స్వామి ఆలయం పవిత్రమైందని కోర్కెలు కోరే భక్తులకు కొంగుబంగారంగా నిలుస్తుందని, భక్తుల సౌకర్యార్థం ఆలయాన్ని అన్ని రకాల అభివృద్ధి పరుస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్,గోవర్ధన్ గౌడ్, నాయకులు ప్రతాప్ రెడ్డి, వీరారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింగరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, తులసి దాస్ తదితరులు పాల్గొన్నారు.

# డెటాల్ 'ద బిగ్ డ్రీమ్స్ ఆఫ్ ఇండియా' క్యాంపైన్ విడుదల

**హైదరాబాద్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి) :** దేశపు అత్యంత విశ్వసనీయమైన క్రిముల రక్షణ బ్రాండ్ డెటాల్ భార తదేశ విజయ గాధను సంబరం చేసే కొత్త కాంపైన్ ను విడుదల చేసినట్లు ఆ సంస్థ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెక్ కాన్ వరల్డ్ గ్రూప్ ఇండియా సీసీఓ ప్రసూన్ జోషి మాట్లాడుతూ వినియోగదారులకు రక్షణ అందజేయడంతో పాటు ఇది ప్రతి ఒక్కరిలో పరిశుభ్రతను ప్రోత్సహించడానికి బ్రాండ్ నిబద్ధతను సూచిస్తోందన్నారు. మెక్ కాన్ వరల్డ్ గ్రూప్ చే రూపొందించబడిన కొత్త కాంపైన్ లో మూడు యాడ్ ఫిల్మ్ు ఉన్నాయన్నారు. క్రికెటర్స్, వ్యోమగాములు, ఇంజనీర్స్ గాధలను వర్ణించడం ద్వారా పెద్ద కలలు రక్షణ యొక్క ప్రాథమిక అవసరాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో కాంపైన్ వివరిస్తుందన్నారు. దశాబ్దాలుగా, డెట్టాల్ వినియోగదారులను క్రిముల నుండి కాపాడటంపై దృష్టి కేంద్రీకరించిందన్నారు. రక్షణ, పరిశుభ్రతలో మారుపేరుగా డెటాల్ నిలిచిందన్నారు. ఈ కొత్త కాంపైన్ లో భాగంగా, డెట్టాల్ భారతీయ వినియోగదారులకు తమ కలలను సాధించే ప్రయత్నంలో మద్దతునిస్తామనే వాగ్దానాన్ని బలపరుస్తుందని అన్నారు.

# టీజేఏఏ రాష్ట్ర కార్యదర్శిగా సూర్య

– నియమించిన రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వంశీకృష్ణ



**హైదరాబాద్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ జూనియర్ అడ్వకేట్ అసోసియేషన్(టీజేఏఏ) రాష్ట్ర కార్యదర్శిగా సూర్య నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం సూర్యకు టీజేఏఏ రాష్ట్ర అధ్యక్షులు జక్కుల వంశీకృష్ణ నియామక పత్రాన్ని టీజేఏఏ రాష్ట్ర నాయకుల సమక్షంలో అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సూర్య మాట్లాడుతూ యువ న్యాయవాదుల అభ్యున్నతి, సంక్షేమం కోసం అహర్నిశలు శక్తివంచన లేకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ ఎన్విరాన్మెంట్ ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి, టీజేఏఏ ఉపాధ్యక్షులు అరుణ్, ఈసీ మెంబర్స్ అఖిల్ రాజ్, మల్లేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి

– వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు



**కూకట్పల్లి, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి బీజేపీ అసెంబ్లీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ శ్రీకర్ రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాధవరం కాంతారావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ శుక్రవారం కూకట్ పల్లి ఎన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించబోతున్న బూత్ స్థాయి, ఆపై స్థాయి నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో బూత్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు తప్పక పాల్గొనాలని సూచించారు. నియోజకవర్గంలోని రాష్ట్ర, జిల్లా నాయకులు, అన్ని డివిజన్ల అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, వివిధ మోర్చా నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లో

# రాణించినప్పుడే రాష్ట్ర పురోగతి సాధ్యమవుతుంది

– ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి) :** సమాజ శ్రేయస్సు కోసం యువత ముందుకు రావాలని, రాజకీయాల్లో యువత రాణించినప్పుడే రాష్ట్ర పురోగతి లభిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శేలింగంపల్లి నియోజకవర్గం లోని ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన యువనేత రామకృష్ణ గౌడ్ ను చేవెళ్ల పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువనేత రామకృష్ణ గౌడ్ కు, అనిల్ రెడ్డి కు పార్టీ కండువా వేసి అభినందనలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి రంజిత్ రెడ్డి విజయం కోసం కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

## తారానగర్ ఇఫ్తార్ విందులో

# పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్04(ప్రజాజ్యోతి):** రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తార నగర్ లో గల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబీబ్ బాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్– ఏ – ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని,రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కువ ప్రార్థనలతో సామరస్యం,శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన గంగా జమునా తేజాబ్ మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని గౌరవ ఎమ్మెల్యే గాంధీ గారు అభిలషించారు. రంజాన్ మాసం ఉపవాసం తో మంచి తనం ,సంస్కారం అలవడుతుందని,మతసామరస్యానికి ప్రతీక ,అందరూ కల్సి ఉండాలని,గత ప్రభుత్వం హయాంలో ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగినది అని,మానిఫెస్టోలో లేని అంశాలను కూడా ప్రవేశపెట్టినది అని ముస్లిం ల సంక్షేమానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక పథకాలు ప్రవేశపెట్టారని,ముస్లిం ప్రజానీకానికి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అండగా ఉన్నారని ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ,షాదిముబారక్ పథకం ద్వారా ప్రతి పేదింటి ముస్లిం ఆడపిల్లకు1 ,00 ,116 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని .మైనారిటీ గురుకుల స్కూల్స్ ను ప్రారంభించడం జరిగినది. మైనారిటీ ల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద పీట వేసింది అని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగినది,పేద ముస్లిం కుటుంబాలకు పండుగ రోజున వెలితి లేకుండా,వారికీ ఎటువంటి లోటులేకుండా పండుగను సంతోషకరంగా జరుపుకోవాలని చెప్పడం జరిగినది. రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించేందుకు మసీదులకు ఈదుగలకు అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయించడం,పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేయనున్నట్లు అదేవిధంగా కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని,ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్థనలు చేస్తారు. ఈ విధమైన ఆధ్యాత్మిక దైవ ప్రార్థనలతో శాంతి, సోదరభావం,సౌభ్రాతృత్వానికి రంజాన్ ప్రతీక అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అబీబ్ బాయ్,అన్వర్ షరీఫ్, అహ్మద్, నటరాజు, రవి యాదవ్, రహీం బాయి, సయ్యద్ మీరు అలీ, సయ్యద్ పాషా, నయీమ్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభ కార్యక్రమంలో పాల్గొన్న

# బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్



**(ప్రజా జ్యోతి ఏప్రిల్ 04 తలకొండపల్లి)** పలు శుభ కార్యక్రమంలో పాల్గొన్న కల్వకుర్తి నియోజకవర్గం బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ .కందుకూర్ పట్టణంలో నవారు బాల్ రెడ్డి గార్డెన్స్ లో కడ్తాల్ మండలం రావిచెడు గ్రామానికి చెందిన అనపూసల రామకృష్ణ కూతురు రమాదేవి,శివసాయి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ,ఆమనగల్ మండలం సీతారాం నగర్ తండా లో కోనాపూర్ గేట్ తండా మేగావత్ బాజ రాము నాయక్ గార్ల కుమారుడు నరేష్ నాయక్ ,సుష్మిత ల వివాహానికి హాజరై నూతన వధూరను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. , దేవకీ గార్డెన్స్ లో తలకొండపల్లి వాస్తవ్యులు గోవిందు నవీన్ కుమార్ కుమారుల నూతన పుట్టు వస్త్రాలంకరణలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి దీవించారు. ఈ కార్యక్రమంలో కూన రవి, దశరథ్ నాయక్ ,సుదర్శన్ రెడ్డి, మల్లేష్ ,పాండు ,విజయ్ కుమార్,గులాం హుసైన్,శీను, రవి, చంద్రకుమార్ ,గోపాలకృష్ణ గణేష్ ,అరుణ్ ,మోహన్ నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

# జన జాతర బహిరంగ సభను విజయవంతం చేయండి

– జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్



**యాచారం, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 6న తుక్కుగూడలో నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ కోరారు. సుధాకర్ గురువారం యాచారంలో మాట్లాడుతూ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వంతో పాటు రాష్ట్ర కీలక నేతలు పాల్గొననున్నారని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను జాతీయ నాయకత్వం చేతుల మీదుగా విడుదల చేయనుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల శంఖారావం పూరించి విజయం సాధించడంతోపాటు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా సెంటిమెంట్ గా భావించి మళ్లీ తుక్కుగూడ వేదికగా ఎన్నికల శంఖారావాన్ని పూరించాలన్న సంకల్పంతో భారీ బహిరంగ సభను నిర్వహించనుందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని బడుగు బలహీన వర్గాల సంక్షేమ ఫలాలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రం నుండి అత్యధిక స్థానాలను గెలిపించాలని రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రేపు జరగనున్న కాంగ్రెస్ పార్టీ జన జాతరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు, రైతులు, నిరుద్యోగులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సుధాకర్ కోరారు.

## నిరుపేద కుటుంబాలకు

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికసాయం

**(ప్రజాజ్యోతి ఏప్రిల్04/తలకొండపల్లి)** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల జెడ్పీటిసి ఉప్పలచారబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో నిరుపేద గిరిజన కుటుంబాలకు ఇటుక అందజేత , చంద్రాయన్ పల్లి వయ ఆమనగల్ మున్సిపాలిటీ విఠయి పల్లి తండా కు చెందిన గిరిజన నిరుపేద రెండు కుటుంబాలకు, సభవత్ మంజుల భర్త గోపాల్ చంద్రంపల్లి తండకు చెందిన సభవత్ అసలీ భర్త మెత్య ఇంటి నిర్మాణం కోసం ఈరోజు రెండు నిరుపేద గిరిజన కుటుంబాలకు కిషోర్ నాయక్ ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్టు లితలకొండపల్లి జెడ్పీటిసి తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నుండి ఇటుక ఇప్పియడం జరిగింది. వెంకటేష్ కు రెండు కుటుంబాలు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు వారితో పాటు తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించండి




**చేర్యాల ప్రజాజ్యోతి :** దేశ రాజకీయ విలువలు బ్రష్టు పడుతున్న కాలంలో ఆ విలువలను కాపాడటానికి భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం)అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు, గురువారం రోజున స్థానిక చేర్యాల పార్టీ కార్యాలయంలో ప్రభాకర్ అధ్యక్షతన పార్టీ పట్టణ కమిటి సమావేశం జరిగింది, సమావేశానికి మల్లారెడ్డి ముఖ్య అతిదిగా పాల్గొని మాట్లాడుతు,వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) కూడా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి పోటీలో ఉంటుందని తెలిపారు, అందువల్ల చేర్యాల ప్రాంతంలోని పార్టీ క్యాడర్ కదిలించి పార్టీ అభ్యర్థి గెలుపుకోసం పనిచేయాలని పిలుపునిచ్చారు, నేడు దేశ వ్యాప్తంగా బీజేపీ మతోన్మాదం ప్రమాదం ముంచు కొస్తుందని,అందువల్ల బీజేపీ అభ్యర్థులను ఓడించాలని అన్నారు,నిరంతరం పేద ప్రజల కోసం, కార్మికుల కోసం, రైతుల కోసం, వ్యవసాయ కార్మికుల కోసం, నిరంతరం వారి హక్కుల కోసం పోరాటం చేస్తున్న సీపీఐ(ఎ పార్టీ ని గెలిపించి,పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతులను పంపించాలని ఆయన అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలు,రైతు చట్టాలు,కార్పొరేట్ సంస్థలకి అనుకూలంగా బిజెపి విధానాలు ఉన్నాయని అన్నారు,అందువల్ల కేంద్రంలో మోడీ బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని, లౌకిక శక్తులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు, ప్రజల పక్షాన, ప్రజల సమస్యలపై పోరాడేది కేవలం సీపీఐ(ఎం) మాత్రమేనని అన్నారు, అనునిత్యం ప్రజల్లో ఉంటు ప్రజల సమస్యలు తెలిసిన అభ్యర్థి ఎండి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని ఆయన ప్రజలను కోరారు, సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాముని గోపాలస్వామి,పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు,జిల్లా కమిటి సభ్యులు బండకింది అరుణ్ కుమార్,పార్టీ సీనియర్ నాయకులు పోలోజు శ్రీహరి, శాఖ కార్యదర్శులు ఇప్పకయాల శోభ,రాళ్లబండి భాస్కర్, ముస్తాల ప్రభాకర్,ఎర్రబోస్ అశోక్, ఆముదాల రంజిత్ రెడ్డి పాల్గొన్నారు

# రత్నం ఊసరవెల్లి: నాలుగుసార్లు నాలుగు పార్టీలు మారిన వైనం

- రంజిత్ రెడ్డి గురించి మాట్లాడితే ఊరుకోం - ఊసరవెల్లి నిన్ను చూసి సిగ్గు పడుతుంది
- నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంఛార్జి భీం భరత్



**చేవెళ్ల ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):** రత్నం ఊసరవెల్లి అని నాలుగు పార్టీలు మారి నాలుగు సార్లు పోటీ చేసిన రత్నం రంజిత్ రెడ్డి గురించి మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోమని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అసత్య ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి పామేన భీం భరత్ మండిపడ్డారు. చేవెళ్లలో గురువారం ఆయన మీడియా మాట్లాడుతూ...చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే రత్నంకు కాంగ్రెస్ పార్టీ పేరు ఉచ్చరించే నైతిక అర్హత లేదన్నారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిన్ను నమ్మి టికెట్ ఇస్తే ఎన్నికల్లో ఓటమి చెందగానే అప్పటి ఎంపీగా పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మోసం చేసి రంజిత్ రెడ్డి దగ్గర డబ్బులు(ప్యాకేజి) తీసుకొని కాంగ్రెస్ పార్టీకి విశ్వేశ్వర్ రెడ్డికి మోసం చేసిన చరిత్ర నీదని ధ్వజమెత్తారు. గతంలో ఇంద్రారెడ్డి హయంలో కేఎల్ఆర్ కు కూడా మోసం చేసిన చరిత్ర ఉందన్నారు. రాజకీయంగా మాట్లాడే నైతిక అర్హత లేదని, కాంగ్రెస్ పార్టీ నాయకుల గురించి మాట్లాడేతే ఊరుకునేది లేదన్నారు. ఎస్సీ రిజర్వుడు అయినప్పటి నుంచి నాలుగు సార్లు ఎన్నికలు జరిగాయని, నాలుగు సార్లు నాలుగు పార్టీల నుంచి పోటీ చేసిన చరిత్ర నీదని మండిపడ్డారు. నిన్ను చూసి ఊసరవెల్లి సిగ్గుపడుతుందని, ఊసరవెల్లి రంగులు మారినట్లుగా ప్రతి ఎన్నికల్లో ఒక్కొక్క పార్టీ నుంచి పోటీ చేశావని మండిపడ్డారు. నీకు నైతిక విలువలు ఎక్కడున్నాయని విమర్శించారు. అవినీతి రాజకీయం గురించి మాట్లాడే అర్హత నీకు లేదన్నారు. రంజిత్ రెడ్డి గురించి మాట్లాడితే ఉరుకోమన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ నుంచి ప్యాకేజ్ ఆశించావని,ప్యాకేజీ రానందున ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నావని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ గురించి, మా నాయకులు గురించి మాట్లాడితే ఊరుకోమని, తప్పుడు ప్రచారాలు మానుకొని మంచి రాజకీయాలు చేసుకోవాలని సూచించారు. నీ 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎక్కడ సంపాదించావు, ఎలా రాజకీయాలు చేశారో అందరికి తెలుసా అని అన్నారు. చేవెళ్ల ప్రజలు అమాయకులు కాదని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. మరోసారి ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బండారు ఆగిరెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, టీపీసీసీ సురేందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బండారు వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఇఫ్తార్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

**రాజాపూర్ ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):-** పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సోదరుల కు నేడు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందు స్వీకరించారు.



## ఘనంగా దాసాంజనేయ స్వామి

# పార్వతి జలేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన

- విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**చేవెళ్ల ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం జాల గూడ గ్రామంలో శ్రీ దాసాంజనేయ స్వామి మరియు శ్రీ పార్వతి జలేశ్వరస్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీమ్ భరత్ చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజ ఆగి రెడ్డి టి పిసిసి కార్యదర్శి సురేందర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ దేవుని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అత్తిలి కృష్ణారెడ్డి, ప్రతాపరెడ్డి, ఆనంద్ రెడ్డి కుమార్, గ్రామ పెద్దలు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయం.. అదుపులోకి ఇద్దరు వ్యక్తులు

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):** గంజాయిని విక్రయిస్తున్న ఓ ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురువారం ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఎస్ఐ నాగరాజుతోపాటు కానిస్టేబుల్స్ మహేష్, శేఖర్, వెంకటేష్ లు కలసి భారత్ గార్డెన్ సమీపంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 300 గ్రాముల గంజాయి, ఓ పల్సర్ బైక్ (బిఆర్ నెం టీఎస్ 30 ఈ 0195)తో పాటు మరో రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వనస్థలిపురం హైదరాబాద్ కు (యాదాద్రి భువనగిరి) చెందిన సీసీ కెమెరా ఆపరేటర్ గా పనిచేస్తున్న మహమ్మద్ ఉమర్ (21), ఇబ్రహీంపట్నం కు చెందిన విద్యార్థి నితిన్ సాయి (24) గా గంజాయిని విక్రయిస్తున్న వారిగా గుర్తించామని పోలీసులు పేర్కొన్నారు.

# పాత కక్షల నేపథ్యంలో కత్తులతో దాడి

**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** పాత కక్షల నేపథ్యంలో ఓ యువకుడి పై కత్తితో దాడి చేసిన సంఘటన గురువారం సిద్దిపేట జిల్లా కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ కొండపాక మండల కేంద్రములో జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొండపాక గ్రామానికి చెందిన రేపాక చందు అనే వ్యక్తి కాలకృత్యాల కోసం ఉదయం 8:30 గంటల సమయంలో వడ్డెర కాలనీ వెనకాల గల చెరువు వద్దకు వెళ్లినట్లు తెలిపారు. అదే గ్రామానికి చెందిన రేపాక నవీన్, సంతోష్ అనే ఇద్దరు వ్యక్తులు కలిసి రేపాక చందు పై కత్తులతో దాడి చేసి గాయపరిచారని సమాచారం రావడంతో హుటాహుటిన సంఘటన చేరుకున్నట్లు చందు తమ్ముడు నరేందర్ తెలిపారు. రక్తం మడుగులో పడి ఉన్న చందును వెంటనే నరేందర్ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. పాత కక్షలతో చందు పై దాడి చేసి రేపాక నవీన్, సంతోష్ లు చంపడానికి ప్రయత్నించారని బాధితుడి తమ్ముడు నరేందర్ పిర్యాదు చేసినట్లు కుకునూరు పల్లి పోలీసులు తెలిపారు. హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నట్లు కుకునూరు పల్లి ఎస్ ఐ శ్రీనివాస్ తెలిపారు.



# ఎంపీ బరిలో భవన నిర్మాణ రంగ కార్మికుడు



**సిద్దిపేట ఏప్రిల్ 4, (ప్రజాజ్యోతి) :** కార్మికరంగా సమస్యలు పరిష్కరించడంలో అన్ని ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని బి ఎన్ ఆర్ కే ఎస్ భవన నిర్మాణరంగ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీశైలం ముదిరాజ్ అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల లో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు భవన నిర్మాణ రంగా కార్మికుల సమస్యలు పట్టించుకోలేదని అన్నారు. 14 రంగాల భవన నిర్మాణ రంగ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే తమ సంఘం ఆధ్వర్యంలో వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెడుతున్నామని తెలిపారు. కార్మికులంటే అన్ని ప్రభుత్వాలకు చులకన అయిపోయిందని కార్మికులను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నారని అన్నారు. భవన నిర్మాణ రంగ కార్మికులకు అనేక రకాల డిమాండ్స్ ఉన్నాయని ఆ డిమాండ్స్ పరిష్కారం కోసం ఎన్నికల బరిలో నిలబడి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. కార్మికులు పనిచేసే చోట ప్రమాదానికి గురైతే కనీస వైద్య సౌకర్యాలు కూడా అందుబాటులో ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 14 రంగాల కార్మికులు ఏకమై భవన నిర్మాణ కార్మిక సంఘం తరపున బరిలో నిలిచి అభ్యర్థికి మద్దతు తెలిపి ఓటు ద్వారా సత్తా చాటాలని అన్నారు. సమావేశంలో సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షులు ఐరెని ముకుందం, నాయకులు చంద్రం కనకయ్య మల్లేశం జక్కుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన కలిగి ఉండాలి

- ఎస్ఐ చంద్రమోహన్



**జగదేవపూర్, ఏప్రిల్4(ప్రజాజ్యోతి):** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని జగదేవపూర్ మండల ఎస్ ఐ చంద్రమోహన్ అన్నారు. గురువారం వట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠాశాలలో విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయలు 100కు కాల్ చేయాలన్నారు అలాగే విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల ఆన్లైన్ మోసాలకు గురి కాకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాలురాలు సరోజ పాఠశాల సిబ్బంది నర్సింహారెడ్డి, విమల, సుకృత్ పాల్గొన్నారు.

# మెదక్‌కు కాంగ్రెస్ పూర్వ వైభవం రాబోతుంది



**జగదేవపూర్, ఏప్రిల్4(ప్రజాజ్యోతి):** మెదక్ జిల్లాలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం రాబోతుందని మీరంతా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు గెలుపుకు సైనికులుగా పనిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి జగదేవపూర్ మండలం కాంగ్రెస్ నాయకులకు సూచించారు. గురువారం జగదేవపూర్ బిఆర్ఎస్ ఎంపీపీ బాలేశం గౌడ్, మాజీ సర్పంచ్ కరుణాకర్, డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులో గాంధీభవన్ లో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలుపుకు మీరంతా నిరంతరం సైనికులుగా పనిచేయాలని మెదక్ ఎంపీ సీటు కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని అన్నారు. ఇందిరాగాంధీ స్థానాన్ని మరోసారి కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని తెలిపారు. నేటి నుండి మీరంతా నియోజవర్గంలో ఓటర్లను చైతన్యవంతం చేయాలని టిఆర్ఎస్, బిజెపి నేతల అవినీతిపై ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆరు గ్యారెంటీలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బంగారు రెడ్డి, ఎంపీటీసీ మహేందర్రెడ్డి పాల్గొన్నారు.

# ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా

- నిరంతరం మీ సేవలో ఉంటా
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట రూరల్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట ప్రజా సేవలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. 15 వ వార్డ్ గాడి చెర్ల పల్లి లో జరిగిన ఎల్లమ్మ తల్లి సిద్ధహాం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతు ఎల్లమ్మ తల్లి అనుగ్రహం ఆశీర్వాదం తో సిద్దిపేట దినదినాభివృద్ధి జరుగుతుందని, గాడి చెర్ల పల్లి కి పట్టణ హంగులు తెచ్చామని, ఫోర్ లైన్ రోడ్డు, సిసి రోడ్లు, గుడి, అంబేద్కర్ భవన్, మంచి ఫంక్షన్ హల్ అందుబాటులో కి రానుందని చెప్పారు.ఇలా అన్ని అభివృద్ధి చేసుకున్నాం సిద్దిపేట ప్రజా సేవలో మీకు నిరంతరం అందుబాటులో ఉంటానని చెప్పారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు హరీష్ రావు ని సన్మానించారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిగా ఆముదాల రంజిత్ రెడ్డి




**చేర్యాల ప్రజాజ్యోతి :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఐదో మహాసభలో పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన జిల్లా మహాసభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు నూతన కమిటీ నీ ప్రకటించారు దానిలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా ఆముదాల రంజిత్ రెడ్డి ఎన్నికయ్యారు.చేర్యాల మండలం నుంచి జిల్లా కమిటీ సభ్యులుగా అత్తినే హారిక పూర్వ రాకేష్ రెడ్డి శభాష్ గూడెం గ్రామం నుంచి నాగపూర్ కిరణ్ సుద్దాల భాస్కర్ తాడూరి భరత్ కుమార్ గొల్ల సంజు యాదవ్ వాళ్లు ఎన్నికయ్యారు దాని అనంతరం వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో అనేక విద్యారంగ సమస్యలు ఉన్నాయ విద్యారంగంలో ఉన్న సమస్యలను ఎలాంటి పరిస్థితుల్లో పట్టించుకోని నటి పరిస్థితిలో విద్యాశాఖ అధికారులు ఉంటున్నారని వారు తెలిపారు చేర్యాల డివిజన్ కేంద్రంలో ప్రభుత్వ పిజి కళాశాల ఏర్పాటు చేయాలని నూతన మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి,ప్రభుత్వ సొంత భవనాలు ఏర్పాటు చేయాలని గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు కల్పించాలని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని పర్మిషన్ లేకుండా నడుపుతున్న పాఠశాలల కళాశాలలుపై చర్యలు తీసుకోవాలని వారు అన్నారు.

# ఐకెపి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సిద్దిపేట(మిరుదొడ్డి) ప్రజాజ్యోతి :** రైతులు దళారులను ఆశ్రయించకుండా గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఏపిఎం కృష్ణారెడ్డి లు అన్నారు. గురువారం మిరుదొడ్డి అక్బర్ పేట భూంపల్లి మండలంలోని లింగుపల్లి ,లక్ష్మీ నగర్, వీర రెడ్డి పల్లి, రుద్రారం, ఖాజీపూర్, మల్లు పల్లి, తో పాటు పలు గ్రామాల్లో ఐకెపి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయించిన ధర 2203 ఏ గ్రేడ్ వర్తిస్తుందని అన్నారు. రైతులు దళారులు మధ్యవర్తుల ను ఆశ్రయించకుండా గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యాన్ని విక్రయించాలని తెలిపారు. రైతు కొనుగోలు చేసిన ధాన్యం 48 గంటల్లో రైతు ఖాతాలో నేరుగా డబ్బులు జమ అవుతాయని సూచించారు. అధైర్య పడకుండా తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి లు వైకుంఠం, అక్బర్, సిద్ధిరాములు, బాలరాజు , భాస్కర్, వివో ఏలు లింగుపల్లి మహేష్, కనకయ్య, వెంకటలక్ష్మి, లక్ష్మి ,శోభ , నసీరుద్దీన్, నాగరాణి గ్రామ సంఘం అధ్యక్ష కార్యదర్శులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

## విందు భోజనం ప్రారంభోత్సవంలో
# పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు ఎండి ఖదీర్...!

**జహీరాబాద్, ఏప్రిల్ 04( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా శాసనసభ నియోజకవర్గ కేంద్రమైన 65వ నంబర్ జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం ఇందు భోజనం ప్రారంభోత్సవంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి ఖదీర్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ జాతీయ రహదారిపై రాకపోకలు ప్రయాణికు లకు హెూటల్ యజమాని మహిపాల్ రెడ్డికి మంచి సేవలు అందించాలని వారు సూచించారు ప్రజలతో మమేకమై వచ్చే పోయే ప్రణికులకు మంచి సత్సంబంధాలు పెంచుకో వాలని వారు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి ఖదీర్, హెూటల్ యజమాని మహిపాల్ రెడ్డి,సీనియర్ జర్నలిస్ట్ రాజు స్వామి, జ్యోతి న్యూస్ జర్నలిస్ట్ సంజీవ్ కుమార్, నరసింహారెడ్డి పాండురంగా రెడ్డి సిద్ధారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఇంద్రారెడ్డి, మహమ్మద్ సమీర్. దత్తు మహారాజ్. మొహమ్మద్ ఇస్మాయిల్, విక్కీ, సి గోపాల్ రెడ్డి, ఎండి ఇస్మాయిల్, ప్రారంభోత్సవం తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన
# కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు





**సిద్దిపేట( చిన్నకోడూరు) ప్రజాజ్యోతి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ ఫంక్షన్ హాలులో గురువారం రావురూకుల గ్రామానికి చెందిన చల్ల భాగ్యమ్మ, సత్తిరెడ్డి కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు సాహితి, రాజు రెడ్డి లను ఆశీర్వదించారు. కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు. అనంతరం చిన్నకోడూరు మండలం, పెద్ద కోడూరు గ్రామంలో శ్రీ రేణుకమాత ఫంక్షన్ హాల్ లో కంకటి కమల - రాములు గౌడ్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులు రేఖ, రంజిత్ గౌడ్ లను ఆశీర్వదించారు.

# ఒగ్గుడోలు శిక్షణ కార్యశాల ప్రారంభం




**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో తెలుగుశాఖ సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), చండీశ్వర ఒగ్గు కళాసేవా సమితి మాణిక్యపురం వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న పది రోజుల ఒగ్గుడోలు శిక్షణాకార్యశాలను కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ ప్రసాద్ గురువారం ప్రారంభించారు. కన్వీనర్ డాక్టర్ ఆర్ మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభ సమావేశ కార్యక్రమానికి ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ చుక్కా రవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. సాహిత్యము సంగీతము నాట్యంతో కూడిన సమాహార కళ ఒగ్గుకథ ప్రదర్శన అటువంటి జానపద కళారూపానికి సంబంధించి ఒగ్గుడోలు నృత్యం ఎంతోమందిని ఆకట్టుకుంటుంది. ఈ శిక్షణ కార్యశాల నృత్యం పట్ల అభిరుచి తో పాటు ఆర్థిక చేయూతను కూడా అందిస్తుంది కావున ఈ శిక్షణా శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తరతరాలుగా వస్తున్న జానపద కళారూపాలు జాతి వారసత్వ సంపదగా నిలుస్తాయని అటువంటి వారసత్వ కళారూపాలను సంరక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి డాక్టర యస్.మహేందర్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ గోపాల సుదర్శన్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 6 నుంచి ఎస్జీటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

**సిద్దిపేట ఏప్రిల్4, (ప్రజాజ్యోతి):** బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డీఎస్సీ ఎస్జీటీ అభ్యర్థులకు ఈనెల 6 నుంచి సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బీసీ అభివృద్ధి అధికారి సరోజ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు.

# బిఆర్ఎస్ పార్టని వీడి బీజేపీలో చేరిన అరుణ్ రాజ్ శేరికర్



**సిర్గాపూర్ ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఉజలంపాడ్ గ్రామనికి చెందిన భారత జాగృతి సంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు , తెలంగాణ వీరశైవ లింగాయత్ ఫెడరేషన్ రాష్ట్ర యువజన కమిటీ ఇంచార్జి అరుణ్ రాజ్ శేరీకర్ బుధవారం రాత్రి బిజెపిలో చేరారు. నారాయణఖేడ్ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ సమక్షంలో పార్టీలో చేరగా ఆయనకు బిజెపి కండువా కప్పి స్వాగతించారు . ఈ కార్యక్రమంలో ఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడ సంగప్ప, నాయకులు హనుమంతు, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

### చనిపోయిన కుటుంబాలకు యజమాన్యం

# 50 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి

– జిల్లా కాలుష్య నియంత్రణ.జిల్లా అధికారి కార్మిక శాఖ అధికారి వెంటనే సస్పెండ్ చేయాలి



జహీరాబాద్, మార్చ్ 04( ప్రజా జ్యోతి న్యూస్ ) సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం చందాపూర్ గ్రామ శివారు లో ఎస్ బి ఆర్ పరిశ్రమలో చనిపోయిన కుటుంబాలకు యజమాన్యం తరపున ఒక్కొక్క కుటుంబానికి 50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ మిట్టపల్లి రాజేశ్వర్ డిమాండ్ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ నెల రోజుల క్రితం కోలేట్ పరిశ్రమలో ఐదు మంది కార్మికులు చనిపోయిన జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించిన నెల రోజులు కాకముందే చందాపూర్ లో కార్మికులు చనిపోవడం బాధాకరం గా ఉందని ఆయన అన్నారు. జిల్లా కాలుష్య నియంత్రణ అధికారి జిల్లా కార్మిక శాఖ అధికారి సరిగా తనిఖీలు చేయకపోవడం వలన ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. అధికారులు ఇంత నిర్లక్ష్యం వహిస్తే ఇలాంటి పరిశ్రమలు ప్రమాదంగా మారుతాయి అని ఆయన అన్నారు. అదేవిధంగా పరిశ్రమ యజమానియంపై కాంట్రాక్టర్ల పై కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకువచ్చి పరిశ్రమల ఇష్టమెచ్చినట్టుగా పని పెట్టుకుంటున్నారని వారికి అవగాహన లేకపోవడం వలన ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఏది ఏమైనా జిల్లా కలెక్టర్ స్పందించి చనిపోయిన కుటుంబాలకు యజమా యజ మాన్యం తరపున నష్టపరిహారం చెల్లించాలని ఆయన సూచించారు అదేవిధంగా పరిశ్రమలను తనిఖీ చేయాలని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జన్మదిన వేడుకలు



శివంపేట ప్రజాజ్యోతి: శివంపేట మండల కేంద్రానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాముని నాగేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు, ఈ కార్యక్రమంలో వారాల గణేష్,బిస్కుంది అంజయ్య,బిజిలిపురం సత్తయ్య,వంజరి గౌరీ శంకర్,వంజరి నాగభూషణం,దేవన బోయిన కృష్ణ, లస్కర్ ఆంజనేయులు,ఇసుగారి అరుణ్,బాసంపల్లి ప్రభు లింగం,పివిఎన్ఆర్ యువసేన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.రాబోవు రోజులల్లో కాముని నగేష్ ఉన్నత పదవులు పొందాలని మనసారా భగవంతున్ని కోరుకుంటున్నలు పివిఎన్ఆర్ యువసేన సభ్యుల బృందం తెలిపారు,

# నేడు రైతు సత్యాగ్రహ దీక్ష

– జిల్లా అధ్యక్షులు గద్దం శ్రీనివాస్ – హాజరు కానున్న రఘు నందన్ రావు




మెదక్ ప్రజాజ్యోతి : దీక్ష ద్వారా కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలని శాంతి యుతంగా సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నట్టు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గద్దం శ్రీనివాస్ తెలిపారు. గురువారం నాడు జిల్లా పార్టీ కార్యాలయం మెదక్ లో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతులకు ఇచ్చినటువంటి హామీలు మొట్టమొదటగా రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని వరికి ప్రతి క్వింటాలుకు అదనంగా రూ 500/– బోనస్ చెల్లించాలన్నారు.రైతు కూలికి 12 వేలచెల్లించాలి,రైతుబంధు ఎకరాకు 15 వేల అకౌంట్లో జమ చేయాలని పేర్కొన్నారు. నష్టపోయినటువంటి పంటకు పరిహారం 25 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా వద్ద కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఉదయము 10 గంటలకు సత్యాగ్రహ దీక్ష చేపడుతున్నామన్నారు. దీక్షకు ముఖ్యఅతిథిగా బిజెపి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు హాజరవుతున్నారని కనుక కార్యకర్తలు,రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో నాయకులు బైండ్ల సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

### ఉద్యకారుడి జన్మదినం సందర్భంగా

# శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి హరిష్ రావు



జహీరాబాద్, ఏప్రిల్ 04( ప్రజా జ్యోతి న్యూస్ ) తెలంగాణ ఉద్యమ కెరటం, బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు సీనియర్ రాష్ట్ర నాయకులు బండి మోహన్ జన్మదినం పురస్కరించుకుని హైదరాబాద్ లో తమ నివాసంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరిష్ రావుని కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరిష్ రావు బండి మోహన్ కు శాలువా పూలమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు అష్ట ఐశవర్యాలతో కలకాలం సంతోషంగా ఉండాలని దీవించారు. హరిష్ రావు ను కలిసిన వారిలో జే.రవి కిరణ్ ( తాజా మాజీ సర్పంచ్ పిచర్యాగడి ) బి.ఆర్.ఎస్సీ జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు పి.రాకేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్పా, యువత అధ్యక్షులు హుగ్గెల్లి మధు, మాజీ కౌన్సిలర్ నామ రవి కిరణ్, మాజీ పట్టణ అధ్యక్షులు మోహినొద్దిన్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు టిఎంఆర్పిఎస్‌కు లేదు

– మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ సెల్ నాయకులు



దౌల్తాబాద్ / రాయపోల్ ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి): మాదిగల అభ్యున్నతి కోసం రా రాజకీయ ఎదుగుదల కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వామి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలను విస్మరించిందని టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డప్పు శివరాజ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ఎక్కువ శాతం ఉన్న మాదిగలకు సముచిత స్థానం కాంగ్రెస్ పార్టీ కల్పిస్తుందని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో మాదిగలను ఎదగకుండా తీవ్రంగా అణచివేశారని అన్నారు. దళిత బంధు పేరుతో మాల మాదిగలను దగా చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ పై బురద జల్లడం ఇకనైనా మానుకోవాలని ఆయన హెచ్చరించారు. మాదిగ కుల సంఘాల పేరుతో పూటకో పార్టీలో ఉంటూ పబ్బం గడుక్కోవడం సరికాదని పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నందున కాంగ్రెస్ పార్టీ నుంచి ప్యాకేజీ కోసమే కాంగ్రెస్ పార్టీపై మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఎన్ని డ్రామాలు చేసిన మాదిగ ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితులు లేరని ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. వారితో పాటు నాయకులు రవి,ఆంజనేయులు తదితరులున్నారు.

# కేరళ స్కూల్లో స్నాతకోత్సవ వేడుకలు




హుస్నాబాద్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి): హుస్నాబాద్ పట్టణంలోని రామవరం రోడ్ లో గల కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో గురువారం యుకేజీ పిల్లల స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ యుకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ విధమైన స్నాతకోత్సవ వేడుకలు యుకేజీ విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహించి సర్టిఫికెట్ మెడల్స్ ప్రధానం చేయడం ద్వారా పిల్లలకు ఇన్స్పిరేషన్, మోటివేషన్ జరిగి వారి యొక్క లక్ష్యాలను నిర్దేశించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ అల్లే శైలేందర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యువ నేతలకు నామినేటెడ్ పదవులు కేటాయించాలి

– యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు విద్యాసాగర్



**హుస్నాబాద్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ యువ నాయకులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను హుస్నాబాద్ పట్టణ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నవేని విద్యాసాగర్ యాదవ్ కోరారు. హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గెలుపు లో క్రియాశీల పాత్ర పోషించిన యువజన కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవులు కేటాయించాలని అన్నారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో కూడా కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు పనిచేస్తామని తెలిపారు. గత 10 సంవత్సరాలగా పార్టీ కష్ట కాలంలో యువ నాయకులు పార్టీకి కంకణ బదులై పనిచేశారని గుర్తు చేశారు.

# లాబార్ధి సంపర్క్ అభియాన్ కార్యక్రమం



**హుస్నాబాద్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):** భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వ పథకలైన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్నిధి, ఉజ్వలయోజన, వీధివ్యాపారులు, ఉచితబియ్యం, వ్యక్తిగత మరుగుదొడ్లు, స్కీమ్ లద్వారా లబ్ధిపొందిన హుస్నాబాద్ పట్టణ లబ్ధిదారులను జాతీయ, రాష్ట్రపార్టీల సూచనల మేరకు లాభర్థి సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించినట్లు పట్టణ బిజెపి అధ్యక్షులు, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు గురువారం హుస్నాబాద్ మున్సిపాలిటీలోని 8, 6, 5వ వార్డులలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రధాని మోడీ ని మూడోసారి ప్రధానిగా, కరీంనగర్ పార్లమెంట్ నుండి బండి సంజయ్ ని రెండోసారి ఎంపీగా గెలిపించాలని లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శులు వేల్పుల నాగార్జున, వడేపల్లి లక్ష్మయ్య, లింగారెడ్డి, పట్టణఉపాధ్యక్షులు గాదాసు రాంప్రసాద్, భోగ మహేష్కర్, బూత్ అధ్యక్షులు సాంబరాజు, ఇరుమాళ్ళ రాకేష్, మల్లెతుల రాకేష్, రమేష్, సావుల శివ, మ్యాదరవేణి అజయ్, భూక్య నవీన్ నాయక్ తదితరులు పాలుగోన్నారు.

### తెలంగాణ ఉద్యమంలో చురుకుగా

# పాల్గొన్న కరుణాకర్ మృతి చెందడం పట్ల

– ఆర్థికసాయం అందజేసిన ప్రజాహిత ఫౌండేషన్

వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి మోహన్ రెడ్డి



**రాయపోల్హెప్రిల్ 4 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఉప కరుణాకర్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి మోహన్ రెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రంలో ఉద్యమకారుని కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం ఇప్ప కరుణాకర్ ఉద్యమకారుడు నిరుపేద కుటుంబంలో ఉండి కూడా ప్రత్యేక రాష్ట్రం కోసం తన వంతు కృషి చేసి తెలంగాణ రాష్ట్రం వచ్చేవరకుహొచెప్పులు లేకుండా గ్రామ గ్రామంలో తిరుగు ఉద్యమంలో పాల్గొన్న గొప్ప ఉద్యమకారుడు. ఇలాంటి ఉద్యమకారుడు అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. కరుణాకర్ మృతి చెందిన విషయం తెలుసుకోని వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. ఉద్యమకారులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారి కుటుంబాలకు భరోసా ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిష్టారెడ్డి, రాజిరెడ్డి ,రంగారెడ్డి, రాయపోల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, ఇసాక్, ప్రజాహిత ఫౌండేషన్ సభ్యులు బాసం నరసింహారెడ్డి, తుప్పత్తి ప్రవీణ్, తలారి ,అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి కళాశాలలో మహా మృత్యుంజయ హోమం



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** లోక కళ్యాణార్థం శ్రీ సత్యసాయి ప్రశాంతి నికేతనం మహిళా జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం వేద పండితుల మంత్రోచ్చారణ ల మధ్య మహా మృత్యుంజయ హోమాన్ని వేడుకగా నిర్వహించినట్లు కళాశాల చైర్ పర్సన్ పూర్ణిమ శంకర్ తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని, విద్య, శ్రేయస్సు, ఐశ్వర్యంతో పాటు దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కోసం ఈ హోమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థినిలు హోమాగ్నికి అష్ట ద్రవ్యాలు సమర్పిస్తూ , అత్యంత పవిత్రమైన మృత్యుంజయ మంత్రాన్ని జపించారని, ప్రతి ఒక్కరి జీవితం శుద్ధికరణ జరిగి, శక్తిని, ఆరోగ్యాన్ని పునరుద్ధరించడంలో సహాయపడేది ఈ హోమమని వివరించారు. సద్గురు మధుసూదనా సాయి దివ్య ఆశీస్సులతో విద్యార్థినులకు విలువలతో కూడిన విద్యను ఉచితంగా అందించడంతోపాటు, సనాతన ధర్మాలను, ఆధ్యాత్మికతను తెలియచెప్పేందుకే ప్రతినెల హోమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల కార్యదర్శి ఎం శంకర్ , అకడమిక్ కోఆర్డినేటర్ సునయన, డిప్యూటీ చైర్ పర్సన్ లు, ఇంటర్న్, కళాశాల కార్యాలయ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జప్తినాచారంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** జప్తినాచారం గ్రామంలో సీసీ కవిత ఆధ్వర్యంలో గురువారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రైతులు అందరు వడ్లను ఆరబెట్టి, తాలు లేకుండా జల్లి పట్టి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని తెలిపారు. వడ్లను దళారులకు అమ్మకూడదని ప్రభుత్వ ఆదేశాలతో ఏర్పాటు చేసిన ఐకేపీ సెంటర్ లో అమ్ముకోవాలన్నారు. వడ్లను ప్రభుత్వం తెలిపిన మద్దతు ధర కంటే తక్కువ ధరకు అమ్ముకొని మోసపోవద్దని, వడ్లను ఐకేపీ సెంటర్ కి తీసుకు వచ్చి రైతులు పేర్లు నమోదు చేసుకొని టోకెన్ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాణి, వీ వో ఏ భవిత, గ్రామ మహిళా అధ్యక్షురాలు వజ్రవ్వ, ఐ ఎన్ టి యు సి సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్, హమాలీ సంఘము అధ్యక్షులు లవన్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిమల్లికార్జున స్వామి ఆలయంలో..ధ్వజ స్థంభ పున:ప్రతిష్ట



**కోహెడ, ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి)** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం మైసంపల్లి గ్రామంలో.. ప్రసిద్ధిగాంచిన, ఆదిమల్లికార్జున స్వామి ఆలయంలో గురువారం ధ్వజస్తంభ పునప్రతిష్ట కార్యక్రమాన్ని, యాదవ సంఘం సభ్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున నుండి ప్రత్యేక హోమం కార్యక్రమాలు, పూజలు, ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టించారు. మొక్కిన మొక్కులు వెంటనే తీర్చే స్వామిని, వర్షాలు సమృద్ధి కురిసి పాడి పంటలు బాగుండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకొన్నారు. ఈ నెల 7, 8న మల్లికార్జున స్వామి పట్నాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు గ్రామ యాదవ సంఘం సభ్యులు తెలిపారు. అనంతరం భక్తులకు, బండి కుమార్ కుటుంబ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేశారు. మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఇట్టబోయిన రమేష్, ఉపాధ్యక్షుడు ఎల్లబోయిన రాజు, కార్యదర్శి సిద్దుల మహేష్, కుల పెద్దమనిషి పోలేని బాలయ్య, కార్యవర్గ సభ్యులు ఇట్టబోయిన సంపత్, నరాల సంతోష్, దొంతరవేని అంజయ్య, బండి మల్లయ్య, ఉడత బాలయ్య, బైరి పోశయ్య, భక్తులు బండి మల్లయ్య, లక్ష్మణ్, నరేష్, ఇట్టబోయిన కుమార్ తదితరులున్నారు.

# మహానీయుల జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక

– ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా రాగులు శ్రీనివాస్



**కోహెడ, ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి)** మహనీయుల అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ సంఘ భవనంలో మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గురువారం మహానీయుల జయంతి ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు వేల్పుల జాన్ అధ్యక్షతన ఉత్సవ కమిటీ మండల అధ్యక్షుడిగా రాగుల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా మంద ధర్మయ్య, మంద రాజయ్య, పొన్నాల లక్ష్మయ్య, సలహాదారులుగా ఎత్తి పద్మయ్య, బందెల బాలకిషన్, వేల్పుల వెంకటస్వామి, కమిటీ సభ్యులుగా తలారి నర్సయ్య, బందెల రాజమౌళి, ఆరె జగదీష్, ర్యాగటి బాబు, బిట్ల మల్లేష్, ఎత్తి నగేష్, సిహెచ్.కిష్టస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నరేంద్ర మోడి కే మా ఓటు - కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు!

- రెండోసారి బండి సంజయ్ కుమార్ విజయం
- లాబార్ధి సంపర్క్ అభియాన్ కార్యక్రమం
- లబ్ధిదారులను కలిసిన పట్టణ మాజీ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు



**హుస్నాబాద్, ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలోని 19వ వార్డ్ లో లాబార్ధి సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు కిసాన్ సమ్మాన్ నిధి, ఉజ్వల యోజన, పీఎం స్ట్రీట్ వెండర్స్, స్వచ్ఛ భారత్ మిషన్, పలు పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులను బీజేపీ హుస్నాబాద్ పట్టణ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు బత్తుల శంకర్ బాబు నేరుగా కలిసి కలిసి బిజెపి పార్టీకే ఓటు వేయాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరోసారి నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఓటు వేయాలని లబ్ధిదారులకు విజ్ఞప్తి చేయగా లబ్దిదారులు సానుకూలంగా స్పందించి ఢిల్లో లో మోదీ, కరీంనగర్ లో బండి సంజయ్ కుమార్ గెలుపు ఖాయమని మా ఓటు బీజేపీ కే అని తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొంకటి కిశోర్, బూత్ అధ్యక్షులు మొలుగురి గణేష్, బత్తుల తరుణ్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**దౌల్తాబాద్ రాయపోల్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి:** సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీరాం ప్రేమ్ దీప్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి ఓటిపి అడిగితే చెప్పకూడదన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్ కు తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సాయిలు, హెడ్ కానిస్టేబుల్ విక్రమ్, మహిళా కానిస్టేబుల్ ఉమా తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల పట్ల వివక్ష తగదు




**దౌల్తాబాద్ రాయపోల్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి:** మాదిగలపై కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపించడం తగదని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగపల్లి సాయిలు అన్నారు. గురువారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనాభాలో అధిక శాతం ఉన్న మాదిగలను ప్రభుత్వం గుర్తించలేదని పార్లమెంటు స్థానాల్లో సరైన ప్రాధాన్యత కల్పించకపోవడం తగదన్నారు. స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాదిగ నేతలు ఎదగకుండా అణగదొక్కారని విమర్శించారు. తెలంగాణలో మూడు ఎస్సి స్థానాలు ఉండగా అందులో ఒకటి కూడా కాంగ్రెస్ పార్టీ మాదిగలకు కేటాయించలేదని విమర్శించారు. మాదిగలు అవసరంలేని కాంగ్రెస్ సర్కార్ కు మాదిగ ఓట్లు ఎలా అవసరమో చెప్పాలని డిమాండ్ చేశారు. మాదిగలకు సముచిత స్థానం కల్పించని కాంగ్రెస్ కు ఎంపీ ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పాలన్నారు....

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

- ఐకెపి ఏపీఎం కిషన్



**దౌల్తాబాద్: రాయపోల్ ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)** కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని ఏపీఎం కిషన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సూరంపల్లి, గొడుగుపల్లి, లింగరాజుపల్లి, తిరుమలాపూర్, గోవిందాపూర్ తో పాటు పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు సంతోష్, రాజా గౌడ్, సీసీలు బాల రాజు, రాజేశ్వరరావు, వైకుంఠం, సునీత తో పాటు వివోఏలు పాల్గొన్నారు.

## మహిళల భద్రత,రక్షణకై షీటీమ్స్‌తో మరింత భరోసా

- ఆపద సమయంలో 63039 23211 ద్వారా పిర్యాదు






**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):** మహిళల భద్రత,రక్షణకై షీటీమ్స్ తో మరింత భరోసా ఇస్తుందని,మహిళలు,విద్యార్థినీలు ఆపద సమయంలో జిల్లా షీ టీమ్ నెంబర్ 63039 23211 ద్వారా పిర్యాదు చేయవచ్చని పెబ్బేర్ షీ టీం ఎస్సై.అంజద్ అన్నారు.జిల్లా ఎస్పీ.రక్షిత మూర్తి ఆదేశాల మేరకు గురువారం పెబ్బేరు మోడల్ స్కూల్ పెబ్బేర్ లో షీ టీంపై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు.మహిళలు,బాలికల, విద్యార్థిని విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ తరఫున షీ టీమ్ ను ఏర్పాటు చేసినట్లు షీ టీం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని లేదా 63039 23211 వాట్సప్ ద్వారా కూడా పిర్యాదులు స్వీకరిస్తారని తెలిపారు.మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు.సైబర్ సెల్ యొక్క నెంబర్ 1930 కు కాల్ చేయవచ్చని,గత మూడు సంవత్సరాల నుండి హై స్కూల్ లెవెల్ లోని విద్యార్థులకు సైబర్ అంబాసిడర్ ప్లాట్ఫాం అనే ఒక ప్రోగ్రాం ద్వారా ఉమెన్ సేఫ్టీ వింగ్ హైదరాబాద్ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు.అనంతరం విద్యార్థులకు బ్యాడ్జీలు,సర్టిఫికెట్ ప్రధాన ఉత్సవం చేశారు.జిల్లా పరిధిలో మొత్తం మూడు విడతలుగా 150 పాఠశాలలు/కళాశాలలను ఎంపిక చేసి ఒక్కో పాఠశాలకు నలుగురు చొప్పున విద్యార్థినులకు సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్,ఆకతాయిల వేధింపులను అరికట్టడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి సైబర్ అంబాసిడర్లుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.ఆపదలో ఉన్న మహిళలు బాలికలు విద్యార్థిని విద్యార్థులు వెంటనే జిల్లా షీ టీం ఫోన్ నెంబర్ 63039 23211 కి కాల్ చేసిన కాని, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి వెంటనే షీ టీమ్స్ సహాయం పొందాలని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల మరియు కాలేజ్ ప్రిన్సిపాల్.రైస్ ఫాతిమా, టీచర్ గురు రాజ్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుల్ కృష్ణయ్య, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పెబ్బేరు ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే.మేఘా రెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):** పెబ్బేరు మండల కేంద్రంలోని మసీదులో ముస్లిం సహోదరులకు వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.మసీదులో గురువారం ముస్లిం సోదరులు మత పెద్దలతో పాటు కలసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అతి పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సహోదరులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,రామచంద్రారెడ్డి,సురేందర్ గౌడ్, శ్రీహరి రామ్ రెడ్డి, కృష్ణ కుమార్ రెడ్డి,రంజిత్ కుమార్, బొరబోని రాములు, యాదవ్,సునీల్, భాను ప్రకాష్ రెడ్డి, రమణ, బీరం రాజశేఖర్ రెడ్డి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## మహా శివాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమములో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దంపతులు



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్04(ప్రజా జ్యోతి):** వనపర్తి మండలం చిట్యాల గ్రామ%శీ%లో వెంకట్రావు, చంద్రశేఖర్ రావు,సింగిల్ విండో ఛైర్మెన్ భానుప్రకాష్ రావు, జితేందర్, విష్ణు రావుల ఆధ్వర్య%శీ%లో నిర్మించిన నూతన మహా శివాలయంలో పరమశివుని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమ%శీ%లో గురువారం మాజీ మంత్రి.నిరంజన్ రెడ్డి- వాసంతి దంపతులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.సింగిరెడ్డి వాసంతి ఆలయ నిర్మాణ దాతలు చంద్రశేఖర్ -జ్యోతి ,భానుప్రకాష్- లత దంపతులకు నూతన వస్త్రాలు ఇచ్చి సత్కరించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్థులు నిరంజన్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ బృహత్ ప్రణాళికకు సిద్ధమైన వెంకట్రావ్ కుటుంబ సభ్యులను అభినందిస్తూ దేవాలయాల నిర్మాణం వల్ల ప్రజలలో భక్తి భావాలతో పాటు హిందూ సంస్కృతి అభివృద్ధికి తోడుపడుతుందని ప్రజలలో ఐక్యత పెరుగుతుందని అన్నారు.నిరంజన్ రెడ్డి వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,చిట్యాల రాము బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి

## – అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):** వేసవిలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అదేశించారు.గురువారం పానగల్ మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో అదనపు కలెక్టర్ పర్యటించారు.కేతేపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.పోలింగ్ కేంద్రంలో అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.మండల పరిధిలోని దావధా□న్ పల్లి పరిధిలో ఆర్ డబ్ల్యూ ఎస్ ట్యాంక్ సైట్ ను సందర్శించి,ఇంట్రా పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని ఏఈను ఆదేశించారు.అదేవిధంగా వేసవిలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు.అదనపు కలెక్టర్ వెంట ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ, ఏపివో,పంచాయతీ కార్యదర్శిలు తదితరులు ఉన్నారు.

# అందరూ సుఖసంతోషాలతో జీవించాలి: ఎమ్మెల్యే యెన్నం




**మహబూబ్ నగర్ ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి బ్యూరో )** అందరూ సుఖసంతోషాలతో జీవించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. గురు వారం జిల్లా కేంద్రంలోని హెచ్ బి ఫంక్షన్ హాల్, ఆర్ బి ఫంక్షన్ హాల్, మదీనా మజీద్ లలో జరిగిన ఇఫ్తార్ విందులలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు సంతోషాన్ని తీసుకొని వస్తాయని సంవత్సరం పాటు ఆ సంతోషాన్ని మన వెంట ఉంచుకోవాలి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిఫల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎన్ పి వెంకటేష్, మక్సూద్, ఖాజా పాషా, ముస్తాక్ రషీద్, అవేజ్, లక్ష్మణ్ యాదవ్, సల్మాన్, సాదుతుల్లా, హాదీ, జుబేర్, తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో ఈ నెల 6 న జరిగే రైతు దీక్షను జయప్రదం చేయండి

– కల్లూరులో జరిగిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

– వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బి అర్ ఎస్ పార్టీ నామ గెలుపుకు సమిష్టి కృషి చేయాలి: మాజీ ఎమ్మెల్యే సండ్ర

– బి అర్ ఎస్ ప్రారంబించిన అభివృద్ధి, సంక్షేమ పనులను కాంగ్రెస్ అడ్డుకోవడం సరైంది కాదు : మాజీ ఎమ్మెల్యే సండ్ర





**కల్లూరు ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి) :** బి అర్ ఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నాయకులు బొప్పన రామారావు నివాస గృహంలో జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య దొరణికి వ్యతిరేకంగా, రైతులు పడుతున్న ఇబ్బందులు, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6 న కల్లూరు లో నియోజకవర్గ స్థాయిలో చేపట్టనున్న రైతు దీక్షను రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.బి అర్ ఎస్ ప్రభుత్వంలో ప్రారంబించిన అభివృద్ధి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాకుండా వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదని విమర్శించారు. గత బి అర్.ఎస్ ప్రభుత్వంలో మాజీ సిఎం కేసీఅర్ 15 రోజుల్లో రైతు బందు అన్ని స్థాయిల్లో రైతులకు పూర్తిగా పంపిణీ చేశారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం లో నాలుగు నెలలు కావస్తున్నా నేటికీ 5 ఏకారాల్లోపు రైతులకు కూడా రైతు బందు పూర్తిగా అందలేదని అన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పేరుకు ప్రారంబించారే తప్ప ఎక్కడా ధాన్యం కొనుగోళు పూర్తి స్థాయిలో ప్రారంభించలేదని అన్నారు.అలా చేయడం వల్ల కష్టపడి పండించిన పంటను రైతులు ప్రైవేట్ వ్యాపారులకు విక్రయిస్తున్నారని తద్వారా ప్రభుత్వం ద్వారా అందవలసిన పండించిన పంటకు గిట్టుబాటు ధర అందటం లేదని విమర్శించారు.పేదింటి ఆడపడుచులకు ఉపయోగపడే కళ్యాణ లక్ష్మి పథకానికి తోడు తులం బంగారం ఇస్తాం అన్నారు.కానీ ఎక్కడా ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీ అర్ ఎస్ అభ్యర్థిగా నామ నాగేశ్వర రావు పోటీలో ఉంటున్నారని జిల్లా లో వారి గెలుపుకు బి అర్ ఎస్ నాయకత్వం సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రజాపాలనే

– సుస్థిర ప్రభుత్వం కోసమే ఎంఎల్ఎలను చేర్చుకుంటున్నాం.

– దేశానికి తెలంగాణ మోడల్

– విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క




**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి.** రాష్ట్రంలో కేసిఆర్ మాదిరి ఇష్టాను సారంగా పాలన చేయడం లేదని జవాబుదారి తనంతో పని చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క పేర్కొన్నారు . ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నుంచి సహచర మంత్రులందరూ వారి వారి శాఖలకు సంబంధించి నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ పురోగతి సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం చేపట్టిన నాటి నుండి ఈ ప్రభుత్వాన్ని కూల్చేస్తాం, పడగొడతామంటూ బిఆర్ఎస్, బిజెపి నేతలు మాట్లాడుతున్నారని ప్రభుత్వం పటిష్టంగా ఉంటే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే విధంగా నిర్ణయాలు తీసుకోవచ్చునన్న ప్రజాస్వామ్య స్ఫూర్తికి లోబడి బిఆర్ఎస్ లేదా ఇతర పార్టీల నుంచి ప్రజా ప్రతినిధులను పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వం పదిలంగా ఉంటే పాలన పారదర్శకంగా సాగుతుందని అందు కోసమే ఇతరులు పార్టీలో చేరతానని వస్తున్నప్పుడు చేర్చుకుంటున్నామన్నారు. కేసిఆర్ మాదిరి ఇతర పార్టీలను బలహీనపర్చడం ద్వారా లబ్ది పొందాలని కాంగ్రెస్ పార్టీ భావించడం లేదని విక్రమార్క స్పష్టం చేశారు. కేసిఆర్ విమర్శలకు అర్థం పర్థం లేదని ముఖ్యమంత్రి కానీ తాను లేదా ఇతర మంత్రులు ఢిల్లీ వెళ్లినప్పుడు రాష్ట్రానికి కావాల్సిన ప్రాజెక్టులు మంజూరు చేయిస్తున్నామని నిధులు సాధిస్తున్నామని కేసిఆర్ మాదిరి ఢిల్లీ వెళ్లి బీహార్ లేదా ఇతర రాజకీయ పార్టీల నేతలతో తాము మాట్లాడలేదని ఆయన తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కంటే రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమని తాము భావిస్తున్నామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రక్షణ భూమికి సంబంధించి అనుమతులు సాధించామని రిజనల్ రింగు రోడ్డుకు అనుమతులు సాధించడంతో పాటు నిధులు ఖర్చు చేసేవిధంగా అనుమతి పొందామని రిజనల్ రింగు రోడ్డు ఖర్చు కేంద్రమే భరించేవిధంగా ప్రయత్నిస్తున్నామని ఆయన తెలిపారు. కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యి అంటూ కేసిఆర్ మాట్లాడడంలో అర్థం లేదని ఏ ప్రాజెక్టును ఆయన పూర్తి చేయక పోగా నిర్మాణ వ్యయం విపరీతంగా పెరిగిందని యాదాద్రి పవర్ ప్రాజెక్టు ఒక్కసారిగా రూ.24 వేల కోట్ల నుంచి రూ.35 వేల కోట్లకు పెరిగిందని ఆయన తెలిపారు. ప్రపంచం మొత్తం ఆధునీక పద్ధతులను అనుసరిస్తుంటే కేసిఆర్ పురాతన పద్దతిని ఆలోచించి రాష్ట్రం పై భారం మోపారని ముడి పదార్థాలు దొరికే చోట కాకుండా ఇష్టానుసారంగా ప్రాజెక్టుల నిర్మాణం జరగడం వల్ల ట్రాన్స్పోర్టు భారం రాష్ట్రం పై పడుతుందన్నారు. భద్రాద్రి ప్రాజెక్టుకు సంబంధించి పర్యావరణ అనుమతులే తీసుకోలేని కేసిఆర్ మూడు నెలల కాంగ్రెస్ పాలనను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. తనకు ఇష్టమైన ఒకట్రెండు శాఖలపై మాత్రమే రివ్యూ చేసేవాడని ఇది రాష్ట్ర ప్రజలకు తెలుసునన్నారు. తుక్కుగూడ బహిరంగ సభ ద్వారా తెలంగాణ మోడల్ను దేశానికి పరిచయం చేయనున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీలపై హామీ ఇచ్చామని వాటిని నెరవేర్చామని మూడు నెలల్లో 30వేల ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో కూడా హామీల అమలు, ఉపాధి వనరులు తదితర విషయాల ద్వారా లబ్ది పొందవచ్చునని భట్టి తెలిపారు. ఖమ్మం జిల్లా ప్రజలు పది స్థానాల్లో తొమ్మిదింటిలో కాంగ్రెస్ ను గెలిపించారని మరో సారి పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్థిక, సహాజ, మానవ వనరులను ఉపయోగించుకుని రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తామన్నారు. కరువు కాంగ్రెస్ పార్టీ తెచ్చింది కాదని డిసెంబరు అధికారంలో చేపట్టినప్పుడు రాష్ట్రంలో పరిస్థితి ఏమిటో రాష్ట్ర ప్రజలకు తెలుసునని ప్రాజెక్టులలో చుక్కనీరు లేదని ఇప్పుడు తాగునీరు, సాగు నీటి ఎద్దడికి కాంగ్రెస్ పార్టీ కారణం కాదని ఆ పాపం బిఆర్ఎస్ దేనన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీ పడబోమని రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్రంలో 12 నుంచి 14 పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ నాయకులు రాయల నాగేశ్వరరావు, మహ్మద్ జావిద్, వెంకటేశ్వరరావు తదితర పాల్గొన్నారు.